మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

సోమవారం | 10 | ఆగస్టు | 2026 | పేజీలు : 10

## వైజాగ్ లో అల్లు అర్జున్

# కొత్త మల్టీ ప్లెక్స్

## బన్నీ చేతుల మీదుగా గ్రాండ్ గా ప్రారంభం







**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నం లో నూతన అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కావడం సంతోషకరమని ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అన్నారు ఎ ఎ సినిమాస్ విశాఖలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ మేరకు విశాఖపట్నంలోని కైలాసపురం, పరిది సాలిగ్రామపురం లో ఇనార్బిట్ మాల్ లో ఆదివారం నాడు ఏఏఏ మల్టీప్లెక్స్ థియేటర్,మొత్తం 8 స్క్రీన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "విశాఖపట్నంతో నాకు ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉంది. గంగోత్రి షూటింగ్ టైంలో ఇక్కడి రోడ్లపై

2వ పేజీలో

## అనుమతుల్లేని ప్రైవేటు పాఠశాలల దందా..!!



- భద్రతా ప్రమాణాలు బేఖాతరు..
- గుర్తింపుపై తల్లిదండ్రులకు తప్పుడు ప్రచారం
- చర్యలు తీసుకోవాలి
- విద్యావేత్తలు, తల్లిదండ్రుల డిమాండ్

**ఆనందపురం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** నాణ్యమైన విద్య అందించాల్సిన కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీస అనుమతులు, భద్రతా ప్రమాణాలు లేకుండానే విద్యార్థుల ప్రవేశాలు చేపడుతూ తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో రుసుములు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఆనందపురం మండలంలోని కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో గుర్తింపులు, అనుమతుల విషయంలో స్పష్టత లేకపోవడం తల్లిదండ్రుల్లో ఆందోళనకు కారణమవుతోంది. కొన్ని విద్యాసంస్థలు పరిమిత గుర్తింపుతోనే పనిచేస్తున్నప్పటికీ, అన్ని తరగతులు, అన్ని శాఖలకు అదే గుర్తింపు వర్తిస్తుందనే భావన కలిగించేలా ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



## న్యాయవాదం కష్టపడితేనే గుర్తింపు

### సీనియర్ అడ్వకేట్ బ్రిజెస్ బన్సల్

**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం భారత అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, సీనియర్ అడ్వకేట్ బ్రిజేష్ బన్సల్





## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు

**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు, ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్. ఈశ్వరరావు మరియు ఆడారి ఆనంద్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరై, పార్టీ ఆశావాహులు, నాయకులతో సమావేశమై రాబోయే ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ:కూటమి విజయాలు – బిజెపి సత్తా: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి స్థానిక సంస్థల ఎన్నికలు ఇవని, ఇందులో బిజెపి తన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి బలోపేతం: విశాఖ జిల్లాలో పోటీ చేసే ఆశావాహుల సంఖ్య భారీగా ఉందని, టికెట్ ఆశిస్తున్న ప్రతి ఒక్కరూ వార్డు/బూత్ స్థాయి వరకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ప్రచారం: ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు.

2వ పేజీలో

# న్యాయవాదం కష్టపడితేనే గుర్తింపు

**ఒకటి తరువాయి**

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో రాణించాలంటే దగ్గర దారి ఏది లేదని ఎంత కష్టపడితే అంత వృద్ధి లో కి చేరుకుంటామని తెలుపుతూ న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన తర్వాత మొదటి ఐదు సంవత్సరాలు కష్టం పడి పని చేయవలసిన అవసరం ఉంటుందని, ఒకసారి మనల్ని మనం నిరూపించుకున్న తర్వాత అంచలంచలుగా ఎదుగుతామని అదే సమయంలో న్యాయ మూర్తులుగా ఎదగి ఉన్నత స్థానాలను కూడా అధిరోహిస్తామని అంటూ అనేక మంది సీనియర్ న్యాయవాదులను, న్యాయమూర్తులు నియామకం పొందారని అందుకు నేనువ్వు కూడా ఒక ఉదాహరణ అంటూ ఆయన తెలియజేశారు. న్యాయవాది మొదటి రెండు సంవత్సరాలు ట్రయిల్ కోర్టులో పని చేసినట్లయితే కావలసినంత అనుభవం వస్తుందని తరువాత హైకోర్టులకు సుప్రీంకోర్టులలో రిజిస్టర్ చేసుకోవచ్చని అన్నారు. నేటి పరిస్థితుల్లో మధ్యవర్తిత్వం ఎంతగానో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని విద్యార్థులు మధ్య వర్తిత్వంలో కూడా నిపుణత సాధించాలని తెలియజేసారు. సీనియర్ న్యాయవాదులు కేసులు వాదించే విధానాన్ని నిశితం గా గమనించి వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. ప్రసంగం అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు ఆయన ఎంతో ఉత్సాహంగా సమాధానం ఇచ్చారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ విద్యార్థులు చదువుకున్న విశ్వవిద్యాలయాన్ని గురువులను గౌరవించే ముందుకు కొనసాగుతూ ఉండాలని తెలియజేస్తూ విద్యార్థులతో ఇలా రెండు మూడు గంటలు గడపడం ఎంతో ఆనందంగా ఉందని తనకున్న అనుభవాన్ని న్యాయవాద వృత్తి లోకి భవిష్యత్తులో రాబోయే నేటితరంతో పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తూ విశాఖపట్నం ఎంతో అందమైన పట్టణమని అలాగే దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం కూడా ఎంతో పచ్చదనంతో ఎంతో ఆనందకరంగా ఉందని తరచుగా ఇక్కడికి వచ్చి విద్యార్థులతో సంభాషించేందుకు నేను సిద్ధంగా ఉ న్నాను తెలియచేస్తూ విశ్వవిద్యాలయమును ఉన్నత స్థానంలో నిలుపుతున్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రకాశరావు ని అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విశ్వవి ద్యాలయ రిజిస్ట్రార్ ఇంచార్జ్ విశ్వచంద్రనాద్ మాదాసు ఎక్కడ మిక్కి డైరెక్టర్ సోమభట్ల ఆచార్య ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షులుగా సలికే చిన వెంకటరమణ నియామకం



**పాయకరావుపేట , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** పట్టణంలోని ఇందిరాకాలనీ కి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సలికే చిన వెంకటరమణను ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షులుగా నియమించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ఇంచార్జి పోసుపల్లి వెంకట్రావు అధ్యక్షతన పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జిలు డొక్కా అజయ్ బాబు, మారుదుపూడి సత్తిబాబు (సతీష్) ల సమక్షంలో ఏకగ్రీవంగా ఈ నియామకం చేపట్టారు. ఈ సంద ర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు సలికే చిన వెంకటరమణకు శుభా కాంక్షలు తెలియజేసి అభినంది చారు. ఈ సందర్భంగా సలికే చిన వెంకటరమణ మాట్లాడుతూ మాట్లాడుతూ... పాయకరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి చిత్త శుద్ధితో కృషి చేస్తానని, మాదిగ హక్కుల కోసం నిరంతరం పోరాడతానని తెలి పారు. తనను పాయకరావుపేట మండల అధ్యక్షులుగా నియ మించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, అనకాపల్లి జిల్లా ఇంచార్జి పోసుపల్లి వెంకట్రావులకు సలికే చిన వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**ఒకటి తరువాయి**

ప్రజా సమస్యలపై పోరాటం: స్థానిక సమస్యలను గుర్తించి, ప్రజలకు అండగా నిలబడుతూ కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శులు కే. సురేంద్రమోహన్, ఉమ్మడి సుజాత, రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్, విశాఖ జిల్లా ఇన్చార్జ్ రెడ్డి పావనితో పాటు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కొత్త మల్టీ ప్లెక్స్

**ఒకటి తరువాయి**

తిరిగేవాణ్ని. అప్పుడు ఎవ్వరూ గుర్తుపట్టేవారు కాదు. కానీ ఇప్పుడు అలా స్వేచ్ఛగా తిరగలేకపోతున్నా. ఈ నగరంలో ఏఏఏ థియేటర్ ను ప్రారంభిస్తున్నందుకు నాకు ఆనందంగా ఉదన్నారు . ఈ జర్నీలో నా భార్య స్నేహ సహకారం మరువలేనిదని, ప్రస్తుతం 'రాకా' షూటింగ్ ముంబయిలో జరుగుతోం దన్నారు. ఈ ఈవెంట్ కోసం సెలవు తీసుకొని వచ్చాను" అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. అభిమా నుల అభ్యర్థన మేరకు వారిని వేదికపైకి పిలిచి ఫొటోలు దిగారు. అల్లు అర్జున్ రాక విషయాన్ని తెలుసుకుని పెద్ద ఎత్తున అభిమానులు ఇనార్బిట్ మాల్ వద్దకు తరలివచ్చారు. ఫ్యాన్స్ బైక్ ల పై భారీగా తరలిరావడం తో పలుచోట్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ప్రారంభోత్సవం అనంతరం అక్కడినుండి తిరిగివెళ్లి పోయారు. మార్గ మధ్యలో అభిమానులకు అభివాదాం చేశారు.

# అనుమతుల్లేని ప్రైవేటు పాఠశాలల దందా..!!

**ఒకటి తరువాయి**

ఈ ప్రచారాన్ని నమ్మి పిల్లలను చేర్పిస్తున్న తల్లిదండ్రుల నుంచి అధిక రుసుములు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. పరీక్షల సమయంలో మాత్రం గుర్తింపు ఉన్న విభాగాల ద్వారానే విద్యార్థులను పరీక్షలకు హాజరయ్యేలా చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, కొన్ని పాఠశాలలు అగ్నిప్రమాద నివారణకు అవసరమైన భద్రతా అనుమతులు, స్థానిక సంస్థల అనుమతులు పూర్తిగా పొందకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరుకు భవనాల్లో పాఠశాలలు నడపడం, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడం విద్యార్థుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అదనంగా పుస్తకాలు, దుస్తులు, ఇతర అవసరాల పేరుతో అధిక మొత్తంలో రుసుములు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని విద్యావేత్తలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేలా విద్యాశాఖ తక్షణం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# జొన్నాడ టోల్ గేట్ చెక్ పోస్ట్ వద్ద లిక్విడ్ గంజాయి కలకలం



**భీమునిపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ):** భీమునిపట్నం మండలం దాకమర్రి పరిసర జొన్నాడ టోల్ గేట్ చెక్ పోస్ట్ వద్ద లిక్విడ్ గంజాయి కలకలం రేపింది. ఒడిశా నుండి వస్తున్న కారు లో లిక్విడ్ గంజాయి ఉన్నట్టు సమాచారం అందడంతో ఈగల్ టీమ్, భీమిలి పోలీస్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒరిస్సా నుండి కారులో వస్తున్న గుంటూరు, విజయవాడ ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు ఓ యువతి ని అదుపులో కి తీసుకున్న పోలీసులకు వారి వద్ద నుండి లిక్విడ్ గంజా యి పట్టుబడింది. వారి నుండి కారు స్వాదీనం చేసుకుని భీమిలి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# పిడుగుపాటు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి

## - మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**శ్రీకాకుళం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** పలాస నియోజకవర్గం మందస మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన పాతకోటలో పిడుగుపడి ఇద్దరు మహిళలు మృతి చెందడం అత్యంత బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పిడుగుపాటు ఘటనలో సుమిత్ర, జోరా అనే ఇద్దరు మహిళలు మృతి చెందడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పిడుగుపాటు ఘటనలో మరో నలుగురు గాయపడటం పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి హరిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య చికిత్సపై అధికారులను ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు, సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన వైద్య సహాయాన్ని తక్షణమే అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## ఇంటింటికి తెలుగు దేశం - అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం



**భీమునిపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** భీమిలి మండలం రూరల్ పంచాయతీ పరిధిలోని తాటితూరు గ్రామంలో "ఇంటి ఇంటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. "అభివృద్ధి వెలుగులు - సంక్షేమ ఫలాలు" నినాదంతో గ్రామ కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ద్వారా లబ్ధి పొందుతున్న తీరును తెలియజేశారు. మాజీ వైస్ ప్రెసిడెంట్ పతివాడ రాంబాబు చింతపల్లి రమణ, గురుబల్లి అప్పారావు, కుర్మరావు,అప్పలరాజు బాబు,ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## మెగా హీరోలు ప్రయాణించిన కారు ఎవరిది!

### సోషల్ మీడియాలో వైరల్




**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** టాలీవుడ్ అగ్రశ్రేణి నటులు రాంచరణ్ తేజ్, అల్లు అర్జున్ లు వినియోగించిన కారు గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో, అభిమానుల్లో విస్తృత చర్చ జరుగుతోంది. మంగళగిరి స్టేడియంలో జూన్ నెలలో జరిగిన ఏపీఎల్ మ్యాచ్ లో రాంచరణ్ ప్రయాణించిన ఏపీ 40 ఎల్ఈ 1 ల్యాండ్ క్రూయిజర్ కారులోనే ఆదివారం అల్లు అర్జున్ విశాఖ ఇన్ ఆర్బిట్ మాల్ లోని ఏఏఏ థియేటర్ల ప్రారంభోత్సవానికి రావడంతో ఆ కారు గురించి అనేకమంది ఇప్పుడు ఆరా తీస్తున్నారు. ఈ కారు మెగాస్టార్ చిరంజీవికి, ఆయన కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుది. మెగా కుటుంబ సభ్యులెవరు విశాఖ వచ్చినా గంటా వారికి ఆత్మీయ ఏర్పాట్లు చేస్తుంటారు. "ఇద్దరు హీరోలు ఒకే కారులో ప్రయాణించారు. అనుబంధం అంతర్గతంగా ఎప్పుడూ ఉంటుంది. అభిమానులు ఫ్యాన్ వార్ లు పక్కన పెట్టాలి" అని సోషల్ మీడియాలో ఇద్దరు హీరోలు ప్రయాణించిన కారు ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# ఆదివాసి హక్కులు, చట్టాల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

### ఆదివాసి అఖిలపక్షం డిమాండ్



**కూనవరం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ):** ఆదివాసుల హక్కులు, రాజ్యాంగపరమైన చట్టాల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆదివాసి అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బ్రిడ్జి సెంటర్ నుంచి ఉదయ భాస్కర్ థియేటర్ వరకు ఆదివాసి సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకుని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి: 2022--23 సంవత్సరాల్లో జీవో నెంబర్ 3 రద్దయినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున ఇంప్లీడ్ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జీవో నెంబర్ 3 స్థానంలో చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ ఉత్తర్వులు తీసుకురావాలని అన్నారు. 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి: ఆదివాసుల భూములకు రక్షణ కల్పించేందుకు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభల అనుమతి లేకుండా ప్రాజెక్టులు చేపట్టవద్దు: ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలకు పూర్తిస్థాయి రక్షణ ఉంటే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూగనుల తవ్వకాలు, హైడ్రో ప్రాజెక్టులు తదితరాలకు ప్రభుత్వం ఎందుకు అనుమతులు ఇస్తోందని ప్రశ్నించారు. ఆదివాసుల హక్కులు, గ్రామసభల అధికారాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎలాంటి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆదివాసుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, హక్కులు మరియు చట్టాల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం కొనసాగిస్తే భవిష్యత్తులో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆదివాసి అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు. ఆదివాసులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జ విజయ, బాబు బొర్రయ్య,పులి సంతోష్, లాయర్ రవితేజ, తెల్లం తమ్మయ్య, గుజ్జా బాబు, నాగమణి అమ్మాజీ,జయసుధ,సత్యనారాయణ, బొగ్గా రామారావు, కరక రాజకుమార్, బొగ్గా వెంకమ్మ సున్నం అభిరామ్ కారం కన్నారావు, మడెం బాబు, సొందె వినోద్, వెట్టి వినోద్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ గ్రామ వికాస సమితి ఆధ్వర్యంలో గోపూజ, భూ సుపోషణ



**భీమునిపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వికాస సమితి ఆధ్వర్యంలో భీమిలి మండలం లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంలో నిర్వహిస్తున్నటువంటి సమావేశాల్లో భాగంగా రెండవ రోజు ముగింపు సందర్భంగా ఉదయం గోపూజా కార్యక్రమం తదుపరి స్థానిక రైతులు పంట పొలాల్లో భూ సుపోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సంకీర్తన కార్యక్రమం లో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చినటువంటి ప్రముఖులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం సింహాచలం సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకుని వారి వారి స్వగృహాలకు తరలి వెళ్లారు. ఈ రెండు రోజుల సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వికాస సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తిరపతయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గ్రామవికాస సమితి ఉపాధ్యక్షులు రెడ్డి నాయుడు, విశాఖపట్నం, అనకాపల్లి, మన్యం జిల్లాల ప్రముఖ్ గాడు వెంకటప్పడు, విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగరం ఉపాధ్యక్షులు గాడు వెంకటనారాయణ, సేంద్రియ వ్యవసాయ ఆదర్శ రైతు ఆడారి కిషోర్ కుమార్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విశాఖ మహా నగర్ సహ కార్యవాహ తమ్మిన నర్సింగ్ రావు, లక్ష్మీపురం శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు, మజ్జివలస పిఏసిఎస్ చైర్మన్ గుడ్డాల ఎల్లయ్య, ఆనందపురం ఖండ ప్రముఖ్ సూరాల వెంకట్రావు, కృష్ణంరాజుపేట గ్రామ ప్రమఖ్ గాడు వెంకటరావు, అప్పారావు, జిల్లా సత్సంగ్ అధ్యక్షులు కనకల సన్యాసినాయుడు, గణేష్ ఉత్సవ కమిటీ భీమిలి మండలం కోకన్వీనర్ కనకల అప్పలరాజు, గ్రామ వికాస ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చిన్నారులతో కలిసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సామాజిక కార్యకర్త సుజాత సల్మాన్



**అనంతగిరి , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలో ఆదివాసి గ్రామం గరిగుడ్డి లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ గిరిజన చిన్నారులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన చిన్నారులతో కలిసి మిఠాయిలు పంచుకుని ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం "జై ఆదివాసి" "గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ ఆదివాసీ సమాజ ఐక్యతను చాటారు

## నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' : పృథ్వి తేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సిఎండి పృథ్వి తేజ్ ఇమ్మడి తెలిపారు. ఈ కార్యక్రమం విశాఖపట్నం లోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించబడుతుంది.

సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం, సరఫరా పునరుద్ధరణలో ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్ వంటి వివిధ సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నడింపల్లి కళాశాలలో ఘనంగా పట్టాల ప్రదానోత్సవం..!

## బీటెక్ విద్యార్థులకు పట్టాలు అందజేత




**ఆనందపురం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం సొంట్యం వద్ద గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో పట్టాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. 2022--26 విద్యా సంవత్సరానికి చెందిన బీటెక్ విద్యార్థులతోపాటు ఎంటెక్, ఎంబీఏ, స్వయంప్రతిపత్తి హోదాలో తొలి బ్యాచ్ ఎంసీఏ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. బీటెక్‌లో 553 మంది విద్యార్థులకు గాను 500 మంది ఉత్తీర్ణత సాధించి 90.42 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జేఎన్‌టీయూ--జీవీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. మౌరీ టెక్ సీనియర్ డైరెక్టర్ స్వర్ణ అన్నపురెడ్డి, టెన్సోర్ట్ సెమీకండక్టర్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ తమ్మిరాజు గుండ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు నాదింపల్లి సత్యనారాయణ రాజు సమక్షంలో, కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రసాదరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నిరంతరం నూతన విషయాలను నేర్చుకోవడంతోపాటు సృజనాత్మకత, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలతోపాటు సమస్యల పరిష్కారం, సంభాషణ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని స్వర్ణ అన్నపురెడ్డి సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ఆచరణాత్మక నైపుణ్యాలు, క్రమశిక్షణ, నూతన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తమ్మిరాజు గుండ్రా అన్నారు. కళాశాల అధ్యక్షుడు నడింపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, పరిశోధన, ఆవిష్కరణలకు కళాశాల ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బీటెక్ విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈఈఈ విభాగంలో 98.53 శాతం, సివిల్ ఇంజినీరింగ్‌లో 97.06 శాతం, మెకానికల్ ఇంజినీరింగ్‌లో 96.88 శాతం, సీఎస్ఎంలో 92.96 శాతం, సీఎస్ఈలో 91.85 శాతం, సీఎస్‌డీలో 88.73 శాతం, ఈసీఈలో 81.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### ప్రతిభావంతులకు ప్రత్యేక గుర్తింపు.....

బీటెక్ కళాశాల స్థాయి ఉత్తమ విద్యార్థిగా సీఎస్ఈకి చెందిన గెరాడ జయశ్రీ 9.38 గ్రేడ్ పాయింట్లతో నిలిచారు. సివిల్‌లో పైలా నిఖిత 9.15, ఈఈఈలో దారపురెడ్డి శ్రావణి 9.07, మెకానికల్‌లో బుగత వాసు 8.82, ఈసీఈలో రెడ్డి శ్రావంతి 9.14, సీఎస్ఎంలో బండారు పద్మనాగ దుర్గ 9.10, సీఎస్‌డీలో చిటికెల తరుణ్ 9.19 గ్రేడ్ పాయింట్లు సాధించారు. పీజీ కోర్సుల్లో ఎంసీఏలో కీర్తి వీర అశోక్ 9.04, ఎంబీఏలో ఉమ్మిడి పూజిత 8.38, ఎంటెక్‌లో మండల హేమలత 9.32 గ్రేడ్ పాయింట్లతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బీటెక్‌కు చెందిన 17 మంది విద్యార్థులు అదనపు ప్రత్యేక కోర్సులను పూర్తి చేయగా, మరో 11 మంది విద్యార్థులు ఉప ప్రత్యేక కోర్సులను పూర్తి చేశారు. స్వయంప్రతిపత్తి హోదాలో తొలి ఎంసీఏ బ్యాచ్ విద్యార్థులకు పట్టాలు అందించడం ఈ ఏడాది వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులు అభినందించారు.

# పాడేరు ఐ.టి.డి.ఎ.ఘనంగా 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు








**అల్లూరి జిల్లా , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం ఐ.టి.డి.ఎ. సమావేశ మందిరం, పాడేరులో ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వారి సంక్షేమాన్ని స్మరించుకుంటూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ పేర్కొన్నారు.ఈ సమావేశం ప్రారంభానికి ముందుగా గిరిజన విప్లవ వీరులు, అమరవీరులైన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు, కీ. శే. గాం. మల్లుదొర, మాజీ ఎం .పి వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు, గాం గంటందొర చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి బి కె పరిమిళ, ఐటీడీఏ పరిపాలన అధికారి హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎం సి డి అధికారి డాక్టర్ ప్రతాప్, సమాచార శాఖ సహాయ ప్రాజెక్టు అధికారి, ప్రత్యేక ప్రచార విభాగం,పాడేరు వారు కె వెంకటరావు.ఈ కార్యక్రమంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి హక్కుల పోరాటానికి ఈ అమర వీరులు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో డిప్యూటీ తహశీల్దార్ (ఆర్ ఓ ఎఫ్ ఆర్) ఈశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఐ.టి.డి.ఎ. అధికారులు, స్థానిక గిరిజన నాయకులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదివాసీ హక్కులే అభివృద్ధికి పునాది..!

- చింతూరులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు
- అన్నీ తానై నడిపించిన ఐటీడీఏ పీవో శుభం నక్వాల్
- హక్కుల పరిరక్షణకు ఐక్యంగా గళం వినిపించిన ఆదివాసీలు
- విద్యతోనే యువతకు ఉజ్వల భవిష్యత్: ఏఎస్పీ
- వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఘన సన్మానం
- 3,600 మందితో ఆదివాసీ సంబరాలకు వేదికైన ఏపీఆర్ గ్రౌండ్





**పోలవరం జిల్లా, (చింతూరు , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** అడవినే అమ్మగా.. కొండలను కొలువుగా.. ప్రకృతినే జీవనాధారంగా చేసుకుని తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చింతూరులో ఆదివాసీ సంస్కృతి, హక్కులు, అభివృద్ధి అంశాలు ప్రధానంగా వినిపించాయి. ఐటీడీఏ ఆధ్వర్యంలో చింతూరు ఏపీఆర్ గ్రౌండ్‌లో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతూరు డివిజన్‌లోని చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలాల నుంచి సుమారు 3,600 మంది ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తరలివచ్చారు. దీంతో ఏపీఆర్ గ్రౌండ్ ఆదివాసీ జనం సందడితో కళకళలాడింది.

### బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు

ఉదయం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఏపీఓ సీహెచ్ రామతులసి, ఆదివాసీ నాయకులతో కలిసి ఆదివాసీ వీరుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా, ఆదివాసీ జెండాలను ఎగురవేశారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా చింతూరు సెంటర్‌కు చేరుకుని అక్కడి గిరిజన నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ నాయకుల చేతుల మీదుగా ఆదివాసీ జెండాను ఎగురవేసిన అనంతరం ఏపీఆర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్దకు చేరుకున్నారు.

### ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టిన ప్రదర్శనలు

ఏపీఆర్ గ్రౌండ్‌లో వెలుగు, విద్య, వైద్యం, జీసీసీ, ఐసీడీఎస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఏపీఓ రామతులసి, ఆదివాసీ నాయకులు సందర్శించారు. అనంతరం ప్రధాన వేదిక వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేశారు. బిర్సా ముండా, కొమరం భీమ్, గంటం దొర, మల్లుదొర, కోపర్ లింగో తదితర ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు ఏపీఓ రామతులసి, ఏఎస్పీ బి. హేమంత్ కుమార్, ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వందేమాతరం, ఆదివాసీ గీతాన్ని ఆలపించారు.

### హక్కుల కోసం మరోసారి గళం

కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు జడ్పీటీసీ చిచ్చడి మురళి, మడివి నెహ్రూ, ఆల్ ఇండియా ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి కుంజ శ్రీను, ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యదర్శి జల్లి నరేశ్, ఆదివాసీ డివిజన్ చైర్మన్ కుర్సం సుబ్బారావు, సీనియర్ నాయకులు సీసం సురేశ్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సోడే నారాయణ, ఆదివాసీ టీచర్ యూనియన్ నాయకులు తిమ్మ సాయి వెంకట రమణ, ఆదివాసీ ఫారెస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు, జీఓ నెం.3, 1/70 చట్టం తదితర అంశాలపై నాయకులు మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, జీవనం, ఉపాధి, విద్య, వైద్యం వంటి అంశాల్లో మరింత దృష్టి అవసరమని పేర్కొన్నారు.

### భూమికి తగిన పరిహారం ఇవ్వాలి

చింతూరు డివిజన్‌లో భూములు కోల్పోతున్న ఆదివాసీ రైతులకు తగిన భూపరిహారం అందించాలని కోరుతూ కార్యక్రమంలో తీర్మానం చేశారు. అమరావతిలో భూములకు పరిహారం అందిస్తున్న విధంగానే చింతూరు డివిజన్‌లో కూడా భూములకు తగిన పరిహారం అందించాలని కోరుతూ సంబంధిత దరఖాస్తులను అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారికి అందజేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆదివాసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

### గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పన

ఏపీఓ సీహెచ్ రామతులసి మాట్లాడుతూ.. ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వల్ విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.చింతూరు డివిజన్ గిరిజనులు సేకరిస్తున్న తేనె, పట్టు దారాలు, తాటి బెల్లం తదితర అటవీ, గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు ఒప్పందాల కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి పాల్గొంటున్నారని వివరించారు.ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు. ఆదివాసీ నాయకులు సమర్పించిన తీర్మానాలను ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లి, వాటిపై తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

### చదువే ఆదివాసీ యువతకు ఆయుధం

ఏఎస్పీ బి. హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీ యువత విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చదువుతోనే యువత తమ భవిష్యత్‌ను మార్చుకోగలరని అన్నారు. యువత మద్యం, గంజాయి, జూదం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

### ప్రతిభకు ప్రోత్సాహం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో నైపుణ్యం కనబరిచిన 10 మంది గిరిజన ఆదివాసీలను, పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది గిరిజన విద్యార్థులను, ఉత్తమ సేవలు అందించిన నలుగురు గిరిజన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. వారికి మెమెంటోలు అందజేసి అభినందించారు.

### సంప్రదాయాల సందడి

అనంతరం ఆదివాసీ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, పాటలతో ఏపీఆర్ గ్రౌండ్ మార్మోగింది. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టారు.
కార్యక్రమానికి హాజరైన వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.

### ఐక్యత చాటిన ఆదివాసీ జనం

చింతూరు డివిజన్‌లోని నాలుగు మండలాల నుంచి వేలాది మంది ఆదివాసీలు ఒకే వేదికపైకి చేరడంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివాసీ ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. ఒకవైపు తమ సంస్కృతి, సంప్రదాయాలను ఘనంగా చాటుకుంటూనే.. మరోవైపు భూమి, హక్కులు, విద్య, ఉపాధి, అభివృద్ధి వంటి తమ సమస్యలపై గళం వినిపించారు. ఆదివాసీ సంస్కృతిని కాపాడుతూ.. హక్కులను పరిరక్షించుకుంటూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్న సందేశంతో చింతూరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ విజయం ఆదివాసి అన్ని సంఘాలతో కూడిన ఘనవిజయంగా చెప్పుకోవచ్చు .










## పేద విద్యార్థుల పాలిట కల్ప వృక్షం ఝాన్సీ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్

**గాజువాక , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ 65వ వార్డు భవాని నగర్ లో చదువుకోవాలని ఆశ బండి చదువుకునే స్తోమత లేనీ పేద విద్యార్థుల పాలిట కల్ప వృక్షం ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ అని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ (చిరంజీవి శ్రీను) అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించన మాజీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు నెంబర్ దొడ్డి రమణ కార్యక్రమంలో నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదువుతున్న పేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారలను చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వానపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. వికాస్ నగర్ భవాని నగర్ ప్రధాన మార్గంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, సింహగిరి హాస్పిటల్ డాక్టర్. ఎమ్మెస్ కళ్యాణ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.2005 సంవత్సరములో 9 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ చాటలు ట్రస్ట్ 10,500 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యగా అందిస్తూ వారికి బంగారు భవిష్యత్తు ఇవ్వాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నాను అని దీనికి సహకరించిన పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా ట్రస్ట్ ద్వారా చదివిన విద్యార్థులు సుమారు ప్రభుత్వ ఉద్యోగాలలో కొలువుతీరినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి దేవుడు(కూటమి నాయకులు) పప్పు రాజారావు, పరశు రాం,కరణం వెంకటేశ్వరరావు (టెంపుల్ చైర్మన్), సివి రమణి విజ్ఞాన్ స్కూల్ ,వెంకటేశ్వరరావు ఏసీటీవో, బైపల్లి గాంధీ, పెనుగంటి అప్పల నాయుడు, వానపల్లి రమణ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఝాన్సీ ఎడ్యుకేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 16 పై రోడ్డు ప్రమాదం

**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆదివారం తెల్లవారుజామున సుమారు 01:30 గంటలకు కొమ్మాది జంక్షన్ సమీపంలోని ఎన్‌హెచ్-16 రోడ్డుపై, భైరవ వైన్స్ ఎదురుగా రోడ్డు ప్రమాదం జరిగింది.కొమ్మాది ప్రాంతానికి చెందిన గొప్ప ఉదయ్ కిరణ్ (20) తన మోటార్ సైకిల్ నెం. ఏపీ 39 ఎల్ ఎం 1225పై కొమ్మాది నుండి మారికివలస వైపు వెళ్తుండగా అదుపుతప్పి స్వయంగా ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదంలో అతనికి తల, ఛాతి, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు తెల్లవారుజామున సుమారు 02:20 గంటలకు మృతి చెందాడు.మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీటి ఎద్దడి ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన జీవీఎంసీ మంచినీటి సరఫరా

**- తెల్లవారుజాము 4 గంటల నుంచే క్షేత్రస్థాయిలో జీవీఎంసీ అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ**

**- ఆరిలోవపై ప్రత్యేక దృష్టి..ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాతో పాటు నాణ్యత తనిఖీలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** నగరంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజాము 4 గంటల నుంచే అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజు, తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్, నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీర్ పల్లంరాజు, సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

### “ఆరిలోవపై ప్రత్యేక దృష్టి”

ముడసర్లోవ వాటర్ వర్క్స్ నుంచి జీవీఎంసీ, ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి ఆరిలోవతో పాటు అవసరమైన ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఆరిలోవలో నీటి సరఫరాను ప్రధాన ఇంజనీర్, నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీర్ అధికారులు పరిశీలించడంతో పాటు ప్రజలకు సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

### “డయల్-ఏ-ట్యాంకర్” – ఆన్‌లైన్ బుకింగ్‌లకు ప్రాధాన్యత





జీవీఎంసీ “డయల్-ఏ-ట్యాంకర్” సేవ, ఆన్‌లైన్ ద్వారా ట్యాంకర్లను బుక్ చేసుకున్న ప్రజలకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత ప్రాంతాలకు ట్యాంకర్లను పంపించి నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో పాటు అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ నీటి వనరులు, అనుసంధానాల ద్వారా సరఫరాను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

### “ఎత్తైన ప్రాంతాల్లోనూ నీటి సరఫరా”

అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కైలాసనగర్, శ్రీహరినగర్ ప్రాంతాల్లో నీటి సరఫరాను పరిశీలించారు. ఎత్తైన ప్రాంతాలైనప్పటికీ తగిన ఒత్తిడితో నీటి సరఫరా జరుగుతున్నట్లు గుర్తించారని, స్థానికులతో మాట్లాడగా నీటి సరఫరాపై సానుకూల స్పందన వ్యక్తమైనట్లు కమిషనర్ తెలిపారు. ఆరిలోవ 13వ వార్డుకు టి ఎస్ ఆర్ నీటిని అనుసంధానం చేసి సరఫరాను మరింత మెరుగుపరిచే ప్రత్యామ్నాయంపై కూడా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నీటి అవసరమున్న ప్రతి ప్రాంతానికి సకాలంలో నీటిని అందిస్తూ, నీటి సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు క్షేత్రస్థాయి ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వృథాను నివారించి జీవీఎంసీకి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విజ్ఞప్తి చేశారు.

# మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**ఉపాధ్యాయ,ఉద్యోగ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో థింసా నృత్యంతో కొత్తవలస నుండి మండలకేంద్రం వరకు భారీ ర్యాలీ**

**అనంతగిరి , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ప్రపంచ ఆదివాని దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలకేంద్రంలో టూరిజం రెస్టారెంట్ ఆవరణలో వద్ద ఉపాధ్యాయ, ఉద్యోగ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసి దింసా ఆదివాసి యువత నినాదాలతో ఘనంఘా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్.మల్లేశ్వర రావు ఉపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ జివో నెంబర్ 3 చట్టబద్ధతకు ప్రత్యామ్నాయ చట్టంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని, కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు 1/70 చట్టం పరిరక్షణకు సుప్రీంకోర్టులో అఫిడవిట్



దాఖలు వెయ్యాలని, హై పవర్ కమిటీ పేరుతో కాలయాపన చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లాకు ప్రభుత్వం ప్రకటించిన జోన్ 1 కు తక్షణమే రాష్ట్ర పతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడబారికి మెతుల జడ్పిటిసి దీసరి గంగరాజు వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకూరు మాజీ సర్పంచ్ కిల్లో మోస్య జై భారత్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బడ్నాయిన్న. చంటిబాబు, జనసేన మండల అధ్యక్షులు చిట్టం. మురళి టిడిపి నాయకులు పి. రవీంద్ర ఆదివాసి పరిరక్షణ సమితి నాయకులు సోమెల స్వామి అనంతగిరి విద్యాశాఖ అధికారి ఎంఈఓ -1, కిల్లో.బాలాజీ గారు విద్యాశాఖ అధికారి 2 బి. బి.నాగేశ్వరరావు పి మంజు భార్గవి లంగుపర్తి పీ.హెచ్. సి డాక్టరు సీనియర్ ఉపాధ్యాయులు జి కొండబాబు తడబరికి సుబ్బారావు పి సోమర శెట్టి రాంబాబు పుడిగి దేముడు సుబ్లారి .గురుదొర డి సన్యాసిరావు,ఉపాధ్యాయ సంఘ నాయకులు విద్యార్థిని,విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అనారోగ్యంతో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.కోటబొమ్మాళి మండలం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం నాలుగు మండలాల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంత్రి అచ్చెన్నాయుడు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 44 మంది లబ్ధిదారులకు రూ.22,83,053 విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ కార్యాలయానికి కార్యాలయానికి ఇప్పటివరకు 557 సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందగా, వాటిలో 441 మంది లబ్ధిదారులకు రూ.4,83,30,503 మేర ఆర్థిక సహాయం మం జూరైనట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించి అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ అందేలా కార్యకర్తలు చొరవ చూపాలి

గ్రామాల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో లేక సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న అర్హులైన వారి వివరాలను గుర్తించి, అవసరమైన దరఖాస్తులు, సంబంధిత వైద్య పత్రాలను సేకరించి సమర్పించాలని మంత్రి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రతి ఎకరాకు సాగునీరు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

టెక్కలి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.640 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ నెల 18న టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పెద్దఎత్తున పనులకు శంకుస్థాపనలు చేపడతామని తెలిపారు. ఏడాదిన్నర వ్యవధిలో హిరమండలం రిజర్వాయర్ నుంచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి కొలాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

### నేరడి బ్యారేజీతో వంశధార జలాలకు కొత్త భరోసా

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వంశధార--నేరడి బ్యారేజీ సమస్యకు పరిష్కారం లభించిందని మంత్రి తెలిపారు. 19 టీఎంసీల నీటిని నిల్వ చేసే వంశధార రిజర్వాయర్‌కు నేరడి బ్యారేజీ అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఒడిశాతో సుమారు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో పరిష్కరించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయించడంతో మార్గం సుగమమైందన్నారు. నేరడి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి అంచనాల రూపకల్పన పనులను అధికారులు వేగవంతం చేశారని చెప్పారు.

### గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లకు స్వస్తి పలికి సిమెంట్, తారు రోడ్ల నిర్మాణాన్ని పెద్దఎత్తున చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు 80 శాతం రహదారి పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేసేందుకు మరో రూ.350 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.

### సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'సూపర్ సిక్స్' హామీలతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చామని తెలిపారు.సామాజిక భద్రతా పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మత్స్యకారులకు ఉపాధి భృతి వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామనివివరించారు.మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చామని, ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మరణించిన సందర్భంలో యాప్‌లో నమోదు చేసుకున్న కుటుంబానికి 24 గంటల్లోనే ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట సమయం కేటాయించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎంఆర్ఎఫ్ సహాయం, రహదారులు, తాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి 'మై టిడిపి' యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం వల్లే నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం సాధ్యమవుతోందని మంత్రి తెలిపారు. టెక్కలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని మంత్రిఅచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ , తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి గుర్తించిన చట్టాలు,హక్కులు అమలులో జాప్యం

### 100% ఆదివాసులకు రిజర్వేషన్ ఇచ్చేది చంద్రబాబే : టీడీపీ డివిజన్ నేత పాంగి పాండురంగ స్వామి




**ముంచంగిపుట్టు , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ సర్భపుట్టు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యతిథిగా టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి గుర్తించిన చట్టాలు హక్కులు అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని రాజ్యాంగ ఫలాలు గిరిజనులకు అందె విధంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి కాలంలో ఆదివాసీ ప్రాంతాన్ని అధ్యయనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ చైతన్యంతో పాటు ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసులకు 100%శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన వారిలో ఎన్ టి ఆర్ చంద్రబాబాబేనని ఆదివాసులకు ద్రోహం చేసిన పార్టీ గత వైసీపీ జగన్ ప్రభుత్వమని ప్రజల్లో చైతన్యం తేవాలని ఆదివాసుల పక్షాన ఐక్యరాజ్యసమితి గుర్తింపు ఇచ్చినప్పటికి ఆదివాసీ హక్కులు చట్టాలో అమలు చేయడంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆదివాసుల సమస్యలపై ఐక్య ఉద్యమాలు ఎంతో అవసరమని 275వ జీవో జీవో నెం.3 ద్వారా గిరిజన ప్రాంతంలో వేలాది మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన విషయం అందరికి తెలిసిందేనని జీవో నెం.3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవో లేదా చట్టంకై నాడు పెసా చట్టంకై భూరియ కమిటీ నివేదిక ఆధారంగా పెసా చట్టం వచ్చిందన్న విషయం మరిచిపోకూడదని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో హైపవర్ కమిటీని ప్రజల మేధావుల ఆదివాసీ సంఘాల అభిప్రాయలు లీగల్ ఒపీనియన్ చెప్పవలసిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని తద్వారా ప్రత్యామ్నాయ జీవో లేదా చట్టాన్ని సాధించుకుంటమంటూ జై ఆదివాసీ జై జై ఆదివాసీ అని ఆదివాసుల ఐక్యత వర్ధిలాలి అంటూ నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ పాంగి కామేశ్వరరావు, పెదబయులు పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నరంజి ప్రసాదరావు,టీడీపీ నాయకులు మత్యారాజు,పాంగి స్వామి,పాంగి జోగేశ్వరారావు, గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ జల్ -జంగిల్- జమీన్ ఏనాటికి సాధ్యం?

- పునరావృత స్థానభ్రంశం..ప్రగతికి అవరోధం...
- ఆరు దశాబ్దాల్లో ఆరు కోట్ల మంది స్థానభ్రంశంలో 40 శాతం ఆదివాసులే
- 2 కోట్టల ఆదివాసీ లు కనీస భూ పట్టాలకు దరఖాస్తు చేసుకోలేని స్థితి
- పెదాలబుడు దత్తతో దశబ్ద కాలంగా నిర్లక్ష్యం



**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** దేశ జనాభాలో 10.45 కోట్లు 8.6 శాతంగా మాత్రమే ఉన్న ఆదివాసీ జనాభా వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో ఆరు దశాబ్దాల్లో ఆరు కోట్ల మంది స్థానభ్రంశం అయితే అందులో 40% ఆదివాసిలు ఉన్నారు. కనీస విద్యకు నోచుకున్న వారు కేవలం 29 శాతం మాత్రవే ఉన్నారు. పేదరికం, అంతరిస్తున్న సంస్కృతి,భాష, ఖాళీగా ఉన్న ఆదివాసీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగక పోవడం వంటివి ఆదివాసీల అభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. దేశంలో ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒరిస్సా, ఛత్తీస్గడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఆదివాసీలు ఎక్కువ శాతం ఉన్నారు. 1994 ఆగస్టు 8 న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సమస్యలపై, అభివృద్ధి కి అవసరమైన చర్యలపై గోడు వినిపించినా.. నాటి నుండి నేటి వరకు ఆశించిన ప్రగతి ఆచరణ సాధ్యం కాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సంక్షేమ చర్యలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి . అభివృద్ధి పేరుతో ఆదివాసి రక్షణ చట్టాలు, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి. టూరిజం, మైనింగ్, వాటర్ డ్యాములు, విద్యుత్ ప్రాజెక్ట్స్, పరిశ్రమలు, వన్యజీవి రక్షణ పార్కులు పేరుతో ఎటువంటి అభివృద్ధి జరిగినా..ఆదివాసులకు పెద్దగా ఉపయోగపడలేదు కానీ వారి మనుగడే పెద్ద సవాలుగా మారుతోంది . వివిధ అధికారిక లెక్కల ప్రకారం1947 నుండి ఇప్పటికి దేశంలో ఆరు కోట్ల మంది అభివృద్ధి పేరుతో స్థానభ్రంశం జరిగితే అందులో 40 శాతం గిరిజనులే ఉన్నారు. జనాభా లో 9 శాతం కూడా లేని ఆదివాసీ బలి అయిపోతున్నారు. నీటి ప్రాజెక్టు, విద్యుత్ ప్రాజెక్టు పేరుతో మొత్తం1.63 కోట్ల మంది నిర్వాసితులు కాగా అందులో ఆదివాసీలు 63.21 లక్షలు. గనుల, ఖనిజాలు వెలికితీత పేరుతో 25.5 లక్షలు నిర్వాసితులు కాగా అందులో 19.20 లక్షలుగా ఉన్న ఆదివాసులు దాదాపు 75 శాతంగా ఉన్నారు . వివిధ పరిశ్రమల పేరుతో 12.5 లక్షల మంది స్థానభ్రంశం చెందగా అందులో 8.75 లక్షల మంది ఆదివాసులు 70 శాతంగా ఉన్నారు. వివిధ వన్యజీవి రక్షణ పార్కుల పేరుతో దాదాపు పది లక్షల మంది గిరిజనులే అభివృద్ధి పేరుతో భూములు కోల్పోయారు. తరతరాలుగా శతాబ్దాలుగా నివసిస్తున్న చట్టాలు ఉన్న వారికి సరైనటువంటి పట్టాలు లేకపోవడం వల్ల చట్టపరమైన హక్కులు లేకపోవడంతో నష్టపరిహారం గానీ, పునరావాసం గానీ దక్కడం లేదు . అడవి హక్కుల చట్టం 2006, పిశా చట్టం 1996 ఆదివాసులకు రక్షణగా ఉన్నప్పటికీ చట్టం అమల్లో జాప్యం, అమలు చేయడంలో చిత్తశుద్ధి లోపం, పైగా చట్టం ఉల్లంఘన జరుగుతూనే ఉంది . 2006 స్ఫూర్తితో ఇప్పటికీ రెండు కోట్లు ఆదివాసీలు కనీసం దరఖాస్తుకు నోచుకోలేదు. ఆదివాసీల ఎంతో ఉపయోగంగా ఉన్నటువంటి పట్టాల పంపిణీ శ్రీకారం చుట్టి నేటివరకు 20 సంవత్సరాల కార్యక్రమంలో 2005 డిసెంబర్ 13వ తేదీ నాటికి తమ భూమిలో ఆక్రమంలో ఉన్నట్టు రుజువు చేసుకోలేకపోవడం శాపంలో మారింది. దేశంలో దాదాపు 54 లక్షల పట్టాల కోసం దరఖాస్తు లు వస్తే ఇప్పటివరకు పట్టాలు పంపిణీ చేసింది 28.38 లక్షలు మాత్రమే. అంటే 47 శాతం మించలేదు. తిరస్కరణకు గురైన దరఖాస్తులు 18.12 లక్షలు (33.56%.) కాగా, పరిష్కారం కాకుండా ఇంకా ఉన్నటువంటి దరఖాస్తులు దాదాపు 6 లక్షలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 2.88 లక్షలు దరఖాస్తులు వస్తే. అందులో పట్టాలిచ్చినవి 2.28 లక్షలు కాగా తిరస్కరించినవి 58 వేలు, పెండింగ్ ఉండేవి నాలుగువేలకు పైగా ఉన్నాయి. “ ప్రైవేట్ దళారి దోపిడి ఆపుతామని చెబుతున్న ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోగా దోపిడీదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. 1955లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ ( జీసీసీ )అడవుల నుంచి ఆదివాసీలు సేకరించే తేనె, చింతపండు, నల్లజీడి, చీపుర్లు, తుమ్మ బంక, ఉసిరి, అలాగే వ్యవసాయం చేసి పండించే కాఫీ, కొర్రలు, వరి, రాగి, రాజ్మా, పసుపు, చిక్కుళ్ళ లాంటివి వ్యాపారం చేసి కోట్ల లాభాలు గడిస్తుంది. ఈ లాభాలన్నీ గిరిజనుల కష్టానికి ప్రతిఫలమే కదా.. కానీ పండించిన గిరిజన రైతులకు గిట్టుబాటు ధర దక్కకపోవడం దయనీయం. టూరిజం శాఖ 2028-29 నాటికి దాదాపు రూ.74 వేలకోట్లు నుండి రూ 2.4 లక్షల కోట్ల పర్యాటక ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్న పర్యాటక శాఖ వలన కూడా ఆదివాసీలకు దక్కుతున్న ప్రయోజనం అంతంత మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లోనే ఎక్కువగా పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నా.. స్థానికంగా ఉన్నవారికి ఉపాధి అవకాశాలు మొక్కుబడిగానే కల్పిస్తున్నారు. ఆరుకు, బొర్రాగుహలు, లంబసంగి, వంజంగి తదితర ఇతర ప్రాంతాలు,ఆదివాసి ప్రాంతాల్లో పర్యాటక పరంగా పొందుతున్న కాస్త జీవనోపాధి కూడా భయం భయంగా పొందే పరిస్థితి. ఒకపక్క అటవీశాఖ, మరో పక్క టూరిజం ఆదాయాలు తమకే రావాలని చూస్తున్నాయి తప్ప ఆదివాసీల అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉత్తరాంధ్రలోనే ఆదివాసీ ప్రాంతాల్లో నాలుగు భారీ జల విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. ఇలా నాలుగు భారీ నీటి ప్రాజెక్టుల ద్వారా 50 సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయల ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా..ఆదివాసీల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం లేదు. గనుల తవ్వకాల పేరుతో 2025-26 సంవత్సరం లో రూ 3320 కోట్లు లక్ష్యం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ప్రాంతాలలో ఇదే ఒరిస్సా ప్రభుత్వ తరహాలో వ్యాల్యూ యాడెడ్ విధానాన్ని ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేస్తే దాదాపు 20 వేల కోట్ల రూపాయల ఆదాయం వనరులుగా ఆదివాసీ ప్రాంతాలు ఉంటాయి. గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటైన సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు దాదాపు తొమ్మిది ఉన్నాయి. సకాలంలో నిధులు రాకపోవడంతో పారిశుద్ధ్యం, వైద్యం, విద్యా, ప్రజారోగ్య పనులు నత్త నడకన జరుగుతున్నాయి. ఫలితాలే లక్ష్యంగా పారదర్శకతతో ఐటీడీఏలో ఆదివాసీలను భాగం చేసే ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళిక లేకుండా పోయింది. ప్రతి ఏటా సీజనల్ విష జ్వరాలు , రక్షిత మంచినీరు కొరత, డెలివరీలకు అందుబాటులో లేని వాహనాలు... ఇలా అత్యవసర వైద్యం అందుబాటులో లేక ఆదివాసీలు వందలాది మంది మృతి చెందుతున్నారు. అనారోగ్యంతో ఉన్న వారిని, చనిపోయిన వారిని



తరలించడానికి నేటికీ మోటార్ సైకిల్, ఆటోలు, డోలీలు పైనే ఆధారపడే పరిస్థితి అక్కడక్కడా ఉంది. 2016లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు ప్రాంతం అంటే తనకెంతో ఇష్టమని, దత్తత తీసుకొన్న పేదలబూడు స్మార్ట్ విలేజ్ దశాబ్దం కాలం కావస్తున్న ఇంకా శత శాతం అభివృద్ధి సాధించలేదు కదా.. ఉన్న లిట్టిగూడ స్కూల్ మూసివేశారు. దీంతో పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది . ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజన హక్కుల కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, బిర్సా లాంటి పోరాటయోధుల నేతృత్వంలో జరిగిన ఆదివాసీ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి. ప్రపంచంలోనే లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో హక్కుల తో కూడిన ఆదివాసీల చట్టాల అమలు సమర్ధవంతంగా జరుగుతున్నాయి. భారత దేశంలో ఈ తరహాలో చర్యలు ఉండాలని, నేడు కేవలం ఆదివాసీ అవసరల కోసమే చట్టలు నామ మాత్రమే ఉన్నాయి అని, హక్కులతో కూడిన చట్టాలు సమర్ధవంతంగా నిర్ణిత కాలం లో అమలు కావాలని సామాజికవేత్తలు కోరుతున్నారు. 1/70 చట్టాల స్ఫూర్తికి విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివాసీల హక్కుల కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని, మన అడవి, మనభూమి, మన పాలన అనే నినాదం ఆచరణకు ఆదివాసీ దినోత్సవం స్ఫూర్తి కావాలని ఆశిద్దాం. డా “ యం. అర్. యన్. వర్మ. సీనియర్ జర్నలిస్ట్. సెల్ : 9848069524

## ఉన్నత విద్యకు తాత్కాలిక ఫీజులు ఖరారు...!!

**ఆనందపురం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** డిగ్రీ, ఫార్మసీ, న్యాయ విద్య కోర్సులకు సంబంధించి తాత్కాలిక ఫీజులను నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో అమల్లో ఉన్న ఫీజులతో పోలిస్తే కొత్త ఫీజులను 17.5 శాతం పెంచింది. వృత్తి విద్యా కోర్సులకు ప్రతి మూడేళ్లకోసారి ఫీజులను ప్రభుత్వం పునర్నిర్ణయించాల్సి ఉంటుంది. గతంలో నిర్ణయించిన ఫీజుల గడువు 2025--26 విద్యా సంవత్సరంతో ముగిసింది. కొత్త ఫీజుల ఖరారులో జాప్యం జరగడంతో అప్పటివరకు విద్యార్థుల నుంచి వసూలు చేయాల్సిన తాత్కాలిక ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. తుది ఫీజులు ఖరారయ్యే వరకు ఈ ఫీజులే అమల్లో ఉంటాయని పేర్కొంది. కోర్సుల వారీగా తాత్కాలిక ఫీజులు ఇలా ఉన్నాయి: బీఎస్సీ - రూ.17,500, బీకాం - రూ.14,000, బీఏ - రూ.13,000, బీ.వొకేషనల్ - రూ.17,500, బీబీఏ, బీబీఎం - రూ.21,000, బీసీఏ - రూ.21,000 , బీహెచ్ఎం, బీహెచ్ఎంసీటీ - రూ.35,000, బీఫార్మసీ - రూ.45,000, ఫార్మాడీ - రూ.45,000, మూడేళ్ల న్యాయ విద్య (ఎల్ఎల్బీ) - రూ.16,000, ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు - రూ.15,000, ఎల్ఎల్ఎం - రూ.22,000, ఎంఎల్ - రూ.22,000.. తుది ఫీజుల నిర్ణయం వెలువడే వరకు ప్రభుత్వం నిర్దేశించిన ఈ తాత్కాలిక ఫీజుల ప్రకారమే వసూలు చేయాల్సి ఉంటుంది.

## తగరపువలస మార్కెట్ లో పేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్ట్



**భీమునిపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో భీమిలి పోలీసులు తగరపువలస మార్కెట్ ప్రాంతంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.5,400/- నగదు ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై జూద చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో, మార్కెట్లలో ఇలాంటి అక్రమ జూద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేకాట రాయుళ్లపై పోలీసుల మెరుపు దాడి..!

**ఆనందపురం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆనందపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని భీమన్నదొరపాలెం గ్రామంలో బహిరంగ ప్రదేశంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఎం. హరీష్ తన సిబ్బందితో పాటు సీటీఎఫ్ బృందంతో కలిసి ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.40,300 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, పేక ముక్కలను ఆనందపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై 9(ఎ) గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ పి. శివ కేసు దర్యాప్తు చేపట్టారు.

## జొన్నాడ టోల్ గేట్ చెక్ పోస్ట్ వద్ద లిక్విడ్ గంజాయి కలకలం



**భీమునిపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నం మండలం దాకమర్రి పరిసర జొన్నాడ టోల్ గేట్ చెక్ పోస్ట్ వద్ద లిక్విడ్ గంజాయి కలకలం రేపింది. ఒడిశా నుండి వస్తున్న కారు లో లిక్విడ్ గంజాయి ఉన్నట్టు సమాచారం అందడంతో ఈగల్ టీమ్, భీమిలి పోలీస్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒరిస్సా నుండి కారులో వస్తున్న గుంటూరు, విజయవాడ ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు ఓ యువతి ని అదుపులో కి తీసుకున్న పోలీసులకు వారి వద్ద నుండి లిక్విడ్ గంజాయి పట్టుబడింది. వారి నుండి కారు స్వాధీనం చేసుకుని భీమిలి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# పోటీ పరీక్షల అభ్యర్థుల విజయానికి ‘శాస్త్ర సాంకేతిక విజ్ఞానం - పర్యావరణం’ మార్గదర్శి

**- ఆరుగురు నిపుణుల సమిష్టి కృషితో పుస్తక రూపకల్పన**
**- పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత తమ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన ‘శాస్త్ర సాంకేతిక విజ్ఞానం - పర్యావరణం’ పుస్తకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ వద్ద ఆవిష్కరించారు. నేటి పోటీ పరీక్షల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్.ఎస్. రెడ్డి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆర్.ఎస్. రెడ్డి ప్రచురణ సంస్థ ప్రచురించింది. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణ అంశాలపై పోటీ పరీక్షల అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పించేలా ముఖ్యమైన అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో ఇందులో పొందుపరిచారు.

### విద్యార్థుల లక్ష్య సాధనకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2తో పాటు వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునేలా నాణ్యమైన, సమగ్ర స్టడీ మెటీరియల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం వంటి అంశాలు పరీక్షల్లో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ పుస్తకం అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని ఒకే చోట అందిస్తూ వారి చదువుకు, పునశ్చరణకు, పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడే మంచి మార్గదర్శిగా నిలుస్తుందని మంత్రి అన్నారు.

### ఆరుగురు నిపుణుల సమిష్టి కృషి

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నాణ్యమైన అధ్యయన సామగ్రిని అందించాలనే ఉద్దేశంతో ఆరుగురు నిపుణులైన మిత్రులు కలిసి ఈ పుస్తకాన్ని రూపొందించారు. వివిధ రంగాల్లో తమకున్న అనుభవం, పరిజ్ఞానాన్ని సమన్వయం చేస్తూ అభ్యర్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ముఖ్యమైన అంశాలను ఇందులో పొందుపరిచారు.

### పుస్తక రూపకల్పనలో భాగస్వామ్యమైన బృందం

ఎస్. రామకృష్ణ -- గ్రూప్-1 అధికారి, డీడీఓ, ఓ ఎస్ డి వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయం,పీ. సత్యారావు -- డైట్ అధ్యాపకులు అమ్మ నరేష్ -- జీవ సాంకేతిక విజ్ఞానంలో పీజీ,నారాయణ - సీనియర్ అధ్యాపకులు,జయరావు - యూపీఎస్సీ అధ్యాపకులు,సతీష్ - నీట్ అధ్యాపకులు,యువతకు ఎంతో ఉపయోగపడే పుస్తకం - మంత్రి అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో వారికి అవసరమైన అంశాలను సమగ్రంగా అందించే స్టడీ మెటీరియల్‌ను పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. “నేటి యువతకు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించడం సంతోషకరమైన విషయం. ఆరుగురు మిత్రులు సమిష్టి కృషితో ఇంత మంచి అధ్యయన సామగ్రిని రూపొందించడం అభినందనీయం. యువతకు ఉపయోగపడే మంచి పుస్తకాన్ని అందించిన బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను” అని మంత్రి అన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణ అంశాలపై అభ్యర్థులకు మంచి అవగాహన కల్పించేలా పుస్తకాన్ని రూపొందించడం అభినందించదగ్గ విషయమన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

### యువత భవిష్యత్తుకు ఉపయోగపడే చక్కటి ప్రయత్నం

వేలాది మంది నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో, వారికి అవసరమైన అధ్యయన సామగ్రిని ఒకే పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకురావడం మంచి ప్రయత్నమని మంత్రి పేర్కొన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమయం, శ్రమను వెచ్చించి ఈ పుస్తకాన్ని రూపొందించిన బృంద సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి విద్యా కార్యక్రమాలు, నాణ్యమైన అధ్యయన సామగ్రి యువతలో పోటీ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి లక్ష్య సాధనకు తోడ్పడతాయని అన్నారు. గ్రూప్-1, గ్రూప్-2తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతి అభ్యర్థికి ‘శాస్త్ర సాంకేతిక విజ్ఞానం -- పర్యావరణం’ పుస్తకం ఒక మంచి మార్గదర్శిగా నిలుస్తుందని పుస్తక రూపకల్పన బృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఆదివాసి దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వ్యాసరచన పోటీలు

**ముంచంగిపుట్టు , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐ ఎస్. లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని, జీటీడబ్ల్యూఏ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు గిరిజన సంస్కృతిపై వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు లబ్బూరు ఏకలవ్య మోడల్ పాఠశాల లో మహిళా భద్రత, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, బాల్యవివాహాల నిరోధక చట్టం మరియు పోక్స చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. విద్యార్థులు గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చట్టాలపై అవగాహన కలిగి బాధ్యతాయుతంగా ఎదగాలని పోలీసులు



సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్. లక్ష్మణరావు తో పాటు పెద్దబయలు ఎస్.ఐ టి. వెంకటేష్, జీ. మాడుగుల ఎస్.ఐ సాయిరామ్ పడాల్, ముంచింగిపుట్టు ఎస్.ఐ, పి నాని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పన్న కొండపై భక్తజన సందోహం

## వేలాది మంది భక్తులకు సాఫీగా స్వామివారి దర్శనం

**సింహాచలం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు సింహగిరికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు 50 వేల మందికి పైగా భక్తులు స్వామివారి దివ్య దర్శనం చేసుకున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.సింహగిరిపై భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు "జై వరాహ నృసింహ.. జై సింహాద్రి అప్పన్నా.." అంటూ స్వామివారి నామస్మరణతో సింహాచల కొండను మారుమోగించారు. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానంకార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు ఆదేశాల మేరకు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ షెల్టర్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, అనౌన్స్‌మెంట్



వ్యవస్థ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచారు.

### భక్తుల సౌకర్యాలపై ఈఓ ఆరా

భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించిన ఈఓ శ్రీ జల్లేపల్లి వెంకటరావు, ఉచిత ప్రసాదాల పంపిణీ కేంద్రాన్ని సందర్శించి భక్తులతో స్వయంగా మాట్లాడారు. దర్శనం సౌకర్యవంతంగా జరిగిందా? ఉచిత ప్రసాదాలు ఎలా ఉన్నాయి? ఆలయంలో అందుతున్న సౌకర్యాలపై ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.దీనికి భక్తులు స్పందిస్తూ దర్శనం సంతృప్తికరంగా జరిగిందని, ఉచిత ప్రసాదాలు కూడా ఎంతో బాగున్నాయని, దేవస్థానం అధికారులు భక్తుల కోసం చక్కటి ఏర్పాట్లు చేశారని తెలిపారు. భక్తుల నుంచి సానుకూల స్పందన రావడంతో ఈఓ జల్లేపల్లి వెంకటరావు ఆనందం వ్యక్తం చేశారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే దేవస్థానం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

### ప్రసాదాల విక్రయాలు, పంపిణీ విజయవంతం

భారీగా తరలివచ్చిన భక్తులకు అవసరమైన ప్రసాదాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతూ ప్రసాదాల విక్రయాలను విజయవంతంగా నిర్వహించారు. సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ వాడ్రేవు రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రసాదాల విక్రయాలు, ఉచిత ప్రసాదాల పంపిణీ ప్రక్రియను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో భక్తులు అన్ని సౌకర్యాలు సమకూర్చగలిగామని ఆలయ కార్య నిర్వహణాధికారి తెలిపారు.భక్తుల సంతృప్తే దేవస్థానం సిబ్బంది సమిష్టి కృషికి కొలమానమని, సింహాద్రి అప్పన్న దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవస్థానం నిరంతరం కృషి చేస్తుందని కార్య నిర్వహణ అధికారి తెలిపారు.









ఇన్ ఆర్బిట్ మాల్ లో ఏపిఏ సినిమా థియేటర్ల ప్రారంభిస్తున్న
సినీనటుడు అల్లు అర్జున్. అభినందిస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు : ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) విశాఖపట్నం

# అనకాపల్లి - ఏఎస్ఆర్ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో 1.05 లక్షల విత్తనబంతుల వెదజల్లింపు

**- పచ్చని అడవుల పునరుద్ధరణకు సామాజిక అటవీ శాఖ భారీ కార్యాచరణ**
**- సహజ అటవీ విస్తరణకు వినూత్న అడుగు**



**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా సామాజిక అటవీ వనవిభాగం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు, చోడవరం సోషల్ ఫారెస్ట్రీ అటవీ రేంజ్ అధికారి ఆధ్వర్యంలో అనకాపల్లి – అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్) జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో భారీ స్థాయిలో 1,05,000 విత్తనబంతుల (సీడ్ బాల్స్) వెదజల్లింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అడవుల పునరుద్ధరణ, పచ్చదనం విస్తరణ, జీవవైవిధ్య పరిరక్షణ, వర్షాధారిత సహజ అటవీ పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఇటీవల చోడవరం సోషల్ ఫారెస్ట్రీ రేంజ్ పరిధిలో ప్రత్యేకంగా తయారు చేసిన విత్తనబంతులను చోడవరం ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమణ పర్యవేక్షణలో మహీంద్రా బొలెరో వాహనం ద్వారా అటవీ ప్రాంతాలకు తరలించారు. ఈ విత్తనబంతులను గౌరీపట్నం, ఎం.కొత్తపల్లి,విజయరామరాజుపేట, ముకుందపురం, జైతవరం నర్సరీ కేంద్రాల నుంచి సేకరించి, ఏఎస్ఆర్ జిల్లా పరిధిలోని గరికబంద అటవీ ప్రాంతం నుంచి వంట్లమామిడి పరిధి మీదుగా గుంజిగెడ్డ పరిధి వరకు విస్తరించిన కొండ ప్రాంతాలు, ఖాళీ అటవీ భూములు, చెట్ల సాంద్రత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా వెదజల్లారు. ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగింది. వర్షాకాలాన్ని అనుకూలంగా వినియోగించుకుని అడవిలోని ప్రతి అనుకూల ప్రాంతంలో విత్తనబంతులు చల్లేలా ప్రత్యేక ప్రణాళికతో సిబ్బంది పనిచేశారు. నర్సరీల వనసేవకులు, అటవీ సిబ్బంది సమన్వయంతో కొండలు, లోయలు, అటవీ మార్గాల్లోకి చేరుకుని లక్షకు పైగా విత్తనబంతులను విజయవంతంగా వెదజల్లారు. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, వర్షాలు కురిసిన అనంతరం ఈ విత్తనబంతులు సహజసిద్ధంగా మొలకెత్తి స్థానిక జాతుల మొక్కలు పెరిగే అవకాశం ఉంది. దీంతో అడవుల విస్తీర్ణం పెరగడంతో పాటు నేల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, వన్యప్రాణులకు ఆహారం, ఆశ్రయం కల్పించడం, పర్యావరణ సమతుల్యత పరిరక్షణలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించనుంది. ప్రస్తుతం వాతావరణ మార్పులు, అడవుల తగ్గుదల వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సహజ అటవీ పునరుద్ధరణ కోసం చేపట్టిన ఈ విత్తనబంతుల వెదజల్లింపు కార్యక్రమం ఆదర్శవంతమైన చర్యగా అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మరింత పచ్చని ప్రకృతిని అందించాలనే సంకల్పంతో సామాజిక అటవీ శాఖ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు పోలీసుల కౌన్సిలింగ్

## శ్రమదానం ద్వారా..సామాజిక మార్పుకు శ్రీకారం



**విశాఖపట్నం , ఆగస్టు. 09 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ , డీసీపీ క్రైమ్స్ ఏసీపీ క్రైమ్స్ సార్ వారి ఆదేశాల మేరకు, సౌత్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ వాసన్ నాయుడు పర్యవేక్షణలో ఆదివారం దువ్వాడ, స్టీల్ ప్లాంట్ గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు, హరికృష్ణ, దువ్వాడ ఎస్ఐ సత్తిబాబు , స్టీల్ ప్లాంట్ ఎస్ఐ సంబంధిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, గతంలో తెలిసో తెలియకో చేసిన నేరాల కారణంగా తమపై సస్పెక్ట్ షీట్లు తెరవబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇకపై ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా, గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడినా, చట్ట ప్రకారం వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

### "మేము సైతం" కార్యక్రమంలో భాగంగా శ్రమదానం

కౌన్సిలింగ్ అనంతరం "మేము సైతం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బంది మరియు సస్పెక్ట్ షీట్ హోల్డర్లు కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సస్పెక్ట్ షీట్ హోల్డర్లు స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమంలో పాల్గొనడం వారి ప్రవర్తనలో సానుకూల మార్పుకు సంకేతంగా పోలీసులు పేర్కొన్నారు. ఇకపై కూడా నేరాలకు దూరంగా ఉంటూ, సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొని, మంచి పనులు చేస్తూ గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించాలని వారికి సూచించారు. నేర నియంత్రణతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో మార్పు తీసుకురావడం, వారిని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం పోలీసుల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

